**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ అంశములపై నిర్ణయము కొరకు**

**ది.24-11-2010 న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ, తేది: 22-11-2010. విజయవాడ నగరపాలక సంస్థ.

1/1 - ప్రభుత్వము వారు వారి మెమో నెం.10118/UBS/2009 ఎం.ఏ., తేది: 7-7-09 నందు JNNURM స్కీములో విజయవాడ గ్రామీణ మండలాలలో యిళ్ల నిర్మాణము చేపట్టవలసినదిగా కోరినారు. గన్నవరం మండలం వెదురు పావులూరు గ్రామములో సర్వే నెం.66, 68, 69, 70, 71, 72, 573, 572, 571 లలో గల ఎకరములు 81.71 భూమిని JNNURM స్కీములో యిళ్ల నిర్మాణము కొరకు ఎక్వైరు చేయుటకు ప్రతిపాదించటమైనది. ఆ విధముగా లాండ్ ఎక్విజిషన్ ఆఫీసరు, ఎకరములు 81.71 భూమి ఎక్విజిషన్ కొరకు డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వార్తా పత్రికలలో ప్రచురించియున్నారు. అలాగే తదుపరి చర్యగా డ్రాఫ్ట్ డిక్లరేషన్ కూడా వార్తా పత్రికలలో ప్రచురించియున్నారు. ఈ ప్రాంతములలో లాండ్ ఎక్విజిషన్ కొరకు తగు చర్యలు తీసుకొనబడుచున్నవని కౌన్సిల్ వారి C.R. No.164, Dt.1-7-2010 నందు రికార్డు చేయడమైనది.

రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు వారి లేఖ నెం.ఆర్.సి.నెం.B-518/2009, తేది: 8-9-2010 నందు ఎ. 81.71 సెంట్లను ఎక్వైరు చేయుటకుగాను ఒక్కొక్క ఎకరమునకు రూ.11,00,000/-ల చొప్పున లెక్కగట్టి మొత్తము వెరసి రూ.19,46,00,000/-లు ల్యాండు ఎక్విజిషన్ ఆఫీసరు వద్ద డిపాజిట్ చేయవలసినదిగా కోరియున్నారు.

అందుచేత ల్యాండు ఎక్విజిషన్ ఆఫీసరు అయిన ఆర్.డి.ఓ., వారి లేఖలో కోరిన విధముగా రూ.19,46,00,000/- (అక్షరాలా పందొమ్మిది కోట్ల నలభై ఆరు లక్షల రూపాయలు) ల్యాండు ఎక్విజిషన్ ఆఫీసరు వద్ద డిపాజిట్‌చేయు విషయములో తగు నిర్ణయము చేయగలందులకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి2-137890/09)

2/2 - ప్రభుత్వము వారు వారి మెమో నెం.10118/UBS/2009 ఎం.ఏ., తేది: 7-7-09 నందు JNNURM స్కీములో విజయవాడ గ్రామీణ మండలాలలో యిళ్ల నిర్మాణము చేపట్టవలసినదిగా కోరినారు. దరిమిలా గన్నవరం మండలం వెదురు పావులూరు గ్రామములో సర్వే నెం.51, 59, 60, 61, 62, 64, 73, 74, 75, 76, 77 లలో గల 121.09 ఎకరముల భూమిని ఎక్వైరు చేయుటకు ప్రతిపాదించడమైనది. దరిమిలా లాండ్ ఎక్విజిషన్ ఆఫీసరు అయిన R.D.O., నూజివీడు 120.61 ఎకరముల లాండ్ ఎక్విజిషన్ కొరకు డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వార్తా పత్రికలలో ప్రచురించినారు. అలాగే తదుపరి చర్యగా డ్రాఫ్ట్ డిక్లరేషన్ కూడా వార్తా పత్రికలలో ప్రచురించియున్నారు. ఈ ప్రాంతములలో లాండ్ ఎక్విజిషన్ కొరకు తగు చర్యలు తీసుకొనబడుచున్నవని కౌన్సిల్ వారి C.R. No.164, Dt.1-7-2010 నందు రికార్డు చేయడమైనది.

రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు వారి లేఖ నెం.ఆర్.సి.నెం.B-519/2009, తేది: 8-9-2010 నందు ఎ. 120.61 సెంట్లను ఎక్వైరు చేయుటకుగాను ఒక్కొక్క ఎకరమునకు రూ.11,00,000/-ల చొప్పున లెక్కగట్టి మొత్తము వెరసి రూ.28,70,00,000/-లు ల్యాండు ఎక్విజిషన్ ఆఫీసరు వద్ద డిపాజిట్ చేయవలసినదిగా కోరియున్నారు.

అందుచేత ల్యాండు ఎక్విజిషన్ ఆఫీసరు అయిన ఆర్.డి.ఓ., వారి లేఖలో కోరిన విధముగా రూ.28,70,00,000/- (అక్షరాలా యిర్వై ఎనిమిది కోట్ల డెబ్బై లక్షల రూపాయలు) ల్యాండు ఎక్విజిషన్ ఆఫీసరు వద్ద డిపాజిట్‌చేయు విషయములో తగు నిర్ణయము చేయగలందులకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి2-137890/09)

3/3 - విజయవాడ నగరంలోని బీసెంట్ రోడ్డు, సిటీ ముఖ్య కూడలిగా వున్నది. సదరు రోడ్డులో అనేక రకాల వ్యాపారములకు ప్రసిద్ధి చెందినది మరియు రద్దీ సెంటర్‌గా వున్నది. సదరు బీసెంట్ రోడ్డులో ప్రతి సంవత్సరము వేరు వేరు పండుగలను నిర్వహించబడుచున్నది. బీసెంట్ రోడ్డును బందరు కాలువ వద్ద నుండి రైవస్ కాలువ వరకు ఆధునీకరణచేసి బాగుగా అభివృద్ధి చేయుటకు మరియు సందర్శకులకు సౌకర్యవంతంగా వుండే విధంగా చేయుటకు నిర్ణయించి, అందుకుగాను బీసెంట్ రోడ్డును బందరు కాలువ నుండి రైవస్ కాలువ వరకు ఈ క్రింద తెలిపిన విధంగా అభివృద్ధి చేయుటకు అవసరమయిన డిజైన్స్‌తో నివేధిక ఇచ్చుటకుగాను కన్సల్టెంట్‌ను నియమించుటకు ప్రతిపాదించడమైనది.

1. సదరు బీసెంట్ రోడ్డులో భూగర్భ డ్రైనేజి, నీటి సరఫరా, ఎలక్ట్రికల్ లైన్స్ ఏర్పాటు నిర్వహణ మరియు Pedestrian Project.
2. వివిధ క్రాస్ రోడ్లను ఎలివేట్ చేయుట.
3. సదరు రోడ్డులో ప్రకటనలు, మత సంబంధమైన కార్యకలాపాల నిర్వహణ / నియంత్రణ మొదలయినవి.
4. సదరు రోడ్డులో వున్న మార్కెట్స్‌లో రిఫ్రెష్‌మెంట్స్ ఏర్పాటు.
5. నగరపాలక సంస్థ స్వంత స్థలాల అభివృద్ధి Multy Level Car Parking Complex Night bazar.
6. బందరు రోడ్డు మీద Foot Over Bridge రాఘవయ్య పార్కుతో అనుసంధానం.
7. Apsara Junction వద్ద Chaina Bazar అభివృద్ధి.

కావున బీసెంట్ రోడ్డు అభివృద్ధికి తగిన సలహాలు, సూచనలు, డిజైన్స్ రూపొందించి నివేధిక ఇచ్చుటకుగాను కన్సల్టెంట్‌ను నియమించుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి5-103377 / 10).

4/4 - విజయవాడ నగరంలో పర్యాటక మరియు నగర సుందరీకరణకు అభివృద్ధి పథకాలను కేంద్ర ప్రభుత్వ మరియు ఇతర సంస్థల ఆర్థిక సహాయంతో నిర్మాణం - నిర్వహణ బదలాయింపు (BOT) పద్ధతిపై చేపట్టుటకుగాను ఈ క్రింద తెలిపిన పథకాలను ప్రతిపాదించడమైనది.

1. బిజినెస్ క్లాస్ బడ్జెట్ హోటల్:- నగరంలో ప్రధానమైన వాణిజ్య ప్రాంతంలో వున్న బృంధావన కాలనీలో పాత మున్సిపల్ క్వార్టర్స్‌లోని 1818 చ.గ.ల ఖాళీ స్థలములో బిజినెస్ క్లాస్ బడ్జెట్ హోటల్ నిర్మాణం.
2. N.T.R. పార్కింగ్ కాంప్లెక్స్‌లో అదనపు వాణిజ్య అంతస్తుల నిర్మాణం:- గవర్నరుపేటలోని N.T.R. పార్కింగ్ కాంప్లెక్స్ ముందుగా G+4 అంతస్తులకు ప్రతిపాదించి నగరపాలక సంస్థ కేవలం నేల అంతస్తు నిర్మించి పార్కింగ్‌నకు

ఉపయోగించబడుచున్నది. మిగిలిన అంతస్తులు నిర్మించి షాపింగ్ మాల్స్ / హైపర్ మార్కెట్స్ / ఫుడ్ ప్లాజా మొదలైన వాటికి ఉపయోగించవచ్చునని ప్రతిపాదించడమైనది.

3. కృష్ణా నది ఒడ్డున సుందరీకరణ మరియు అభివృద్ధి పథకం:- భవానీపురంలోని హెడ్ వాటర్ వర్క్స్ వద్ద ఎకరం 50 సెంట్ల స్థలంలో అభివృద్ధిపరచి ల్యాండ్ స్కేప్, స్ట్రీట్ ఫర్నిచర్, మ్యూజికల్ ఫౌంటెన్ మొదలగునవి అభివృద్ధిపరచుట.

కావున పైన తెలిపిన విధంగా 3 ప్రాజెక్ట్సుకు EOI రూపొందించి, ప్రాజెక్ట్ నివేదికలు, అంచనాలు, RFP డాక్యుమెంట్ రూపొందించుటకు కన్సల్టెంట్‌ను నియమించుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి1-136587 / 10).

5/5- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు RCH-2 ప్రాజెక్టు క్రింద మంజూరు అయిన నిధులలో మిగిలిన మొత్తం రూ.32,96,729/-లను మలేరియా, డెంగు జ్వరాలు నియంత్రించుటకు, RCH యాక్టివిటీస్ బలోపేతము చేయుటకు మాత్రమే వినియోగించుటకు అనుమతించుచూ జి.ఓ.ఆర్.టి. నెం.1330, తేది: 5-10-2010 జారీచేసియున్నారు. మరియు సదరు మొత్తమును వాహనములు కొనుగోలు చేయుటకుగాని లేదా భవన నిర్మాణమునకు వినియోగించరాదని ఆదేశించియున్నారు. సదరు జి.ఓ. ను రికార్డు నిమిత్తము కౌన్సిల్ ముందుంచటమైనది. (ఆర్.సి.ఎఫ్.1-11964/2000).

6/6 - కృష్ణా నది తీరంలో నిర్మితమైన విజయవాడ నగరం దేశంలోని 35 మెట్రోపాలిటన్ నగరాలలో ఒకటి. 2001 జనాభా గణాంకాల ప్రకారం 8.50 లక్షల జనాభాతో 61.88 చ.కి.మీ. విస్తీర్ణంతో ఆంధ్రప్రదేశ్‌లో 3వ పెద్ద నగరంగా ప్రసిద్ధి చెందినది.

అనతి కాలంలోనే తీర ప్రాంతంలో విద్యా సాంస్కృతిక వ్యాపార కేంద్రంగా విజయవాడ నగరం పేరెన్నికగన్నది. ఒక అంచనా ప్రకారం నగర పరిసర ప్రాంతముల నుండి ప్రతి రోజూ సుమారు లక్ష మంది ప్రజలు వారి విద్యా, వాణిజ్య, వైద్య సదుపాయముల కొరకు విజయవాడ నగరానికి రాకపోకలు సాగిస్తారు మరియు విజయవాడ నగరానికి గల చారిత్రక ప్రాధాన్యత మరియు సాంస్కృతిక వారసత్వం దృష్ట్యా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించుటకు దసరా ఉత్సవాలు మరియు మేరీమాత ఉత్సవాలకు సుమారు ఒక మిలియన్ ప్రజలు హాజరు అవుతారని అంచనా.

పైన తెలుపబడిన కారణాలు, మరియు పెరుగుతున్న జనాభా వంటి ఇతర కారణముల దృష్ట్యా ఆవశ్యక సమయములో ట్రాఫిక్ రద్దీ ఏర్పడి అనేక ఇబ్బందులకు కారణమవుతున్నది. ఈ ట్రాఫిక్ సమస్య నగరంలో నుండి వెళ్లు జాతీయ రహదారులపై కూడా వత్తిడిని కలిగించుచున్నది. ఈ రకమైన ట్రాఫిక్ రద్దీవల్ల ముఖ్యమైన కూడళ్లలో సైతం ప్రజలు రోడ్డు దాటుటకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు.

పై ఇబ్బందులు సమర్ధవంతంగా పరిష్కరించుకొనుగాను ఈ క్రింద తెలుపబడిన ప్రదేశములలో "బస్ బే" లను ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించటమైనది.

1. బైపాస్ రోడ్డులోని పండిట్ నెహ్రూ బస్ స్టాండు వద్ద
2. బందరు రోడ్డులోని P.W.D. గ్రౌండు వద్ద
3. కారల్ మార్క్స్ రోడ్డులో పాత బస్టాండు వద్ద
4. కనక దుర్గ వారధి బైపాస్ రోడ్డు వద్ద
5. బందరు రోడ్డులోని రాఘవయ్య పార్కు వద్ద
6. పంజా సెంటర్
7. భవానీపురం సెంటరు
8. పాయకాపురం సెంటరు
9. పాల ప్రాజెక్టు వద్ద

10. లెనిన్ సెంటరు వద్ద
11. బందరు రోడ్డులోని ఈనాడు కార్యాలయం వద్ద

ఈ "బస్-బే" లను ఏర్పాటు చేయుటకు ఒక్కొక్క బస్ బే కు రూ.10.00 లక్షలు చొప్పున మొత్తము రూ.110.00 లక్షలు అవసరము కలదు.

పై ప్రదేశాలలో "బస్-బే" లు నిర్మించుటకు రూ.110.00 లక్షలు సవరించిన బడ్జెట్ నందు పొందుపరచుటకు మరియు వాటి నిర్మాణము చేయుటకు అనుమతి మంజూరు చేయు విషయముపై కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎ.సి.(పి)-161754/10).

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు.
,, కమీషనరు గారికి.

పు ర ప రి పా ల నా శా ఖ

శ్రీ ఇ. అశోక్ మౌర్య,
మున్సిపల్ సెక్రటరీ ఇన్‌ఛార్జి మరియు
ఎగ్జామినర్ ఆఫ్ ఎకౌంట్స్,
నగరపాలక సంస్థ,
వి జ య వా డ.

టు
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

తేది: 14-12-2010

అర్యా,

విషయము:- సమావేశములు - కౌన్సిల్ సాధారణ సమావేశము - తీర్మానములు - పంపుట - గురించి.

-:-

ది.24-11-2010 బుధవారము సాయంత్రము గం.4.30 ని.లకు జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశపు తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భ వ దీ య,
సెక్రటరీ ఇన్‌ఛార్జి.
14-12-10

నకలు:- అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.
,, కమీషనరు గారికి.

ది.24-11-2010 బుధవారము సాయంత్రము గం.4.30 ని.లకు జరిగిన
కౌన్సిల్ సాధారణ సమావేశపు తీర్మానములు

1/1 - జక్కంపూడిలోవలె 60 : 40 PPP Mode లో చేయుటకుగాను తీర్మానించడమైనది.

2/2 - జక్కంపూడిలోవలె 60 : 40 PPP Mode లో చేయుటకుగాను తీర్మానించడమైనది.

3/3 - పరిశీలనార్థము వాయిదా వేయడమైనది.

4/4 - ఆమోదించడమైనది.

5/5 - రికార్డు చేయడమైనది.

6/6 - "బస్ బే" ల ఏర్పాటు PPP పద్ధతిన చేయుటకు ఆమోదించడమైనది.

సం./- ఇ. అశోక్ మౌర్య,
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

సం./- పీయూష్ కుమార్,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు //

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.
14-12-10